## :: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (23.10.2020)

**01.** పల్లవి :

అల్లదివో అశ్వమెక్కె - ఆపన్నుల దైవము ।
చల్లగ అనుగ్రహించు - సర్వోన్నత రూపము ॥ ॥ అల్లదివో ॥

**02.** చరణం :

పాల కడలిలో పుట్టిన - పావన ఉచ్ఛైశ్రవము ।
సరిపోలని రాజసముతో - పొడవైన అశ్వము ।
అల పారువేటలోన అతివ అలమేల్మంగతో ।
ఇల పారిజాతమై - ఇంపారగ చెలగినాడు ॥ ॥ అల్లదివో ॥

**03.** చరణం :

కలియుగాంతమున - తాను కల్కి సర్వరూపుడై ।
కాలాశ్వము రయమెక్కి - కాలాగ్ని స్వరూపుడు ।
మలిన మత్తచిత్తులైన - ఉన్మత్తుల తెగదాల్చి ।
కృతయుగమ్ము నిలిపె - వర రూపము గురు దైవము ॥ ॥ అల్లదివో ॥

- - -